

తిరుమలలో వైభవంగా కార్తీక స్నపన తిరుమంజనం

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

సోమవారం 18 నవంబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 149 పేజీలు 8 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

## మోడీకి నైజీరియా పురస్కారం



అబుజ-సూర్య వాస్తవం

ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నైజీరియా రెండో అత్యున్నత పురస్కారంతో సత్కరించింది. 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ నైగెర్ (జిసిఒఎన్)' అనే ఈ పురస్కారాన్ని మోడీకి ఆ దేశ అధ్యక్షులు బోలా అహ్మద్ తినుబు అందజేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ నైజీరియా నుంచి జిసిఒఎన్ అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. భారత్-నైజీరియా స్నేహానికి ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నట్లు చెప్పారు. విదేశీయులకు ఈ అవార్డును బహుకరించడం ఇది రెండసారి మాత్రమే. 1969లో జిసిఒఎన్ అవార్డును క్వీన్ ఎలిజిబెత్‌కు బహుకరించారు. కాగా, మోడీ అందుకున్న 17వ అంతర్జాతీయ అవార్డు ఇది. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం ముందుగా నైజీరియాకు మోడీ చేరుకున్నారు. అధ్యక్షులు తినుబుతో చర్చల్లో పాల్గొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను

- మిగతా 2లో..

## అధికార నాంఛనాలతో..
# రామ్మూర్తి అంత్యక్రియలు

▶ తమ్ముడి పాడె మోసిన చంద్రబాబు, నాని ▶ కన్నీటి పర్యంతమైన ముఖ్యమంత్రి
▶ నారావారిపల్లిలో తల్లిదండ్రుల సమాధుల పక్కనే చితి ఏర్పాటు ▶ నిప్పంటించిన రోహిత్, గిరీష్
▶ మహారాష్ట్ర గవర్నర్ సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖుల హాజరు

తిరుపతి-సూర్య వాస్తవం

అనారోగ్యంతో కన్నుమూసిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడి పార్థివ దేహానికి ఆదివారం మధ్యాహ్నం నారావారిపల్లిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దంపతులు, నారా, నందమూరి కుటుంబాలకు చెందిన వారు పాల్గొని రామ్మూర్తికి తుది వీడ్కోలు పలికారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో మృతి చెందిన రామ్మూర్తినాయుడి భౌతిక కాయాన్ని ఆదివారం ఉదయం మంత్రి నారా లోకేశ్, రామ్మూర్తి నాయుడు తనయులు నారా రోహిత్, నారా గిరీష్ విమానంలో తిరుపతికి తీసుకువచ్చారు. తర్వాత సీఎం



చంద్రబాబు, భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ మరో విమానంలో వచ్చారు. వీరితోపాటు చంద్రబాబు సోదరి హైమావతి తదితరులు రామ్మూర్తి నాయుడి పార్థివదేహంపై పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. స్వగ్రామం నారావారి పల్లిలోని ఇంటి నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు అంతిమయాత్ర మొదలు కాగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు పాడె మోశారు. చంద్రబాబు తల్లిదండ్రుల సమాధుల సమీపంలోనే అధికార లాంఛనాల నడుమ అంత్య క్రియలు జరిగాయి. గౌరవ సూచకంగా తొమ్మిది

- మిగతా 2లో..

## మాది సెక్యులర్ పార్టీ
### - ఫడ్నవీస్ వ్యాఖ్యలపై ఖర్గే కౌంటర్



న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ అని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. సిద్ధాంతాలు, సమస్యలు, రాజ్యాంగం ఆధారంగానే తమ పార్టీ ఓట్ల కోసం విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు 'ఓటు జిహాద్' సృష్టిస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలకు ఆదివారం ఖర్గే కౌంటర్ ఇచ్చారు. తమ పార్టీ రాజ్యాంగాన్ని విశ్వసిస్తుందని అన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్నట్లుగా కులం, విద్య, మతం, వర్ణం, వర్గం మరియు ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా 18సంవత్సరాల వయస్సు నుండి మరణించే వరకు ప్రతి ఒక్కరికీ ఓటు వేసే హక్కు ఉందని అన్నారు. తమ పార్టీ సిద్ధాంతం లౌకికవాదమని, తాము వారికిలా (బిజెపి) గొడవలు సృష్టించమని, దుష్ప్రచారాలు చేయమని, రాజ్యాంగం ప్రకారం ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ (ఇసి) నోటీసుపై స్పందిస్తూ.. నోటీసును స్వాగతిస్తున్నామని అన్నారు. నవంబర్ 18లోగా సమాధానం పంపిస్తామని అన్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యలపై ఎన్‌సిపి చీఫ్ శరద్ పవార్ కూడా స్పందించారు. " రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సోయాబీన్, పత్తిధరలు పడిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మిగతా 2లో..

## బీజేపీపై ప్రియాంక గాంధీ ఆగ్రహం

ముంబయి-సూర్యవాస్తవం



పాలక బిజెపిపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విరుచుకుపడ్డారు. భారీ ప్రాజెక్టులను బిజెపి గుజరాత్‌కు తరలించడం వల్ల మహారాష్ట్రలో నిరుద్యోగం పెరిగిపోయిందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆదివారం ఆమె మాట్లాడారు. వాస్తవ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు మహాయుతి ప్రభుత్వం యత్నిస్తోందని అన్నారు. మహిళలు రూ.1500 కోసం కాదని, మెరుగైన జీవితం కోసం ఓటు వేయాలని పిలుపునిచ్చారు. పరోక్షంగా లడ్కీ బహిన్ స్కీమ్‌పై ధ్వజమెత్తారు. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) అధికారంలోకి వస్తే సోయాబీన్ పంటకు క్వింటాల్‌కు రూ. 7,000 ఎంఎస్‌పి ఇస్తుందని అన్నారు. ఫాక్స్‌కాన్, ఎయిర్‌బస్ వంటి ప్రాజెక్టులు గుజరాత్‌కు తరలించడం వల్ల మహారాష్ట్రలో ఉద్యోగాలు కోల్పోయిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 2.5 లక్షలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. యువత కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటున్నా, తీవ్రంగా ప్రయత్నిస్తున్నా, ఇప్పటికీ వారికి ఉద్యోగాలు రావడం లేదని అన్నారు. పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. దేశంలో అత్యధికంగా మహారాష్ట్రలో యువకుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. నిరుద్యోగాన్ని పరిష్కరించడంలో బిజెపి విఫలమైన ఫలితమే ఇది మండిపడ్డారు. బిజెపి నేతలు లేవనెత్తిన ఏక్‌హైతో సేఫ్‌హై అనే నినాదంపై మాట్లాడుతూ.. సేఫ్ అనే పదానికి భద్రత , ఖజానా అని రెండు అర్థాలు ఉన్నాయని అన్నారు. కానీ ఈ దేశంలో అదానీకి మాత్రమే భద్రత అని అన్నారు. సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఖజానాకు అదానీ మాత్రమే అందుబాటులో ఉన్నారని దేశం మొత్తానికి తెలుసునని అన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవ సభను
# విజయవంతం చేయాలి

### - 22 జిల్లాల్లో ఇందిరా మహిళా భవన్‌లు
### - మంత్రులు కొండా సురేఖ, సీతక్క



వరంగల్-సూర్య వాస్తవం

ప్రజలు నియంతృత్వ పాలనకు చరమగీతం పలికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకొని డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 19న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో తలపెట్టిన ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు మంత్రులు కొండా సురేఖ, సీతక్క పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో బహిరంగసభ ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ.. బహిరంగసభ వేదికకు ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంగా నామకరణం చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, బడుగు, బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఇచ్చే సాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపుదల, రూ.2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని వేల కోట్ల రూపాయాల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వరంగల్ పర్యటనలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందన్నారు.

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# 5కే వాక్ విజయవంతం

తిరుపతి-సూర్య వాస్తవం

ప్రీ టర్మ్ బేబీస్ పై అవగాహన కల్పించేందుకు గాను ఆదివారం ఉదయం తిరుపతిలో నిర్వహించిన 5కే వాక్ విజయవంతం అయింది. ఉదయం అరున్నర గంటలకు ప్రారంభమైన 5కే వాక్ ర్యాలీ ని తిరుపతి నగర మేయర్ డా. అర్ శిరీష జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.అర్ శిరీష మాట్లాడుతూ.. నెలలు నిండకముందే జన్మించిన నవజాత శిశువులను కాపాడుకునేందుకు ప్రీటర్మ్ బేబీస్ ఎదుర్కొనే సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం మనందరి సామాజిక బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ప్రీ టర్మ్ బేబీస్ పై అవగాహన కల్పిస్తూ... ఆదివారం తిరుపతి నగరంలోని తెలుగుతల్లి విగ్రహం దగ్గర నుంచి అంకుర హాస్పిటల్ వరకు 5 కే వాక్ ర్యాలీ




నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శిరీష మాట్లాడుతూ... అమ్మ గర్భంలో నలుసుగా మొదలై ఆపై అపురూప శిల్పంలా పండండి బిడ్డగా ఎదగడానికి మనకు నవ మాసాల గడువు ఉంటుందనీ, ఈ గడువు కంటే ముందుగానే పసిబిడ్డ భూమ్మీదికి వస్తే పలు రకాల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందనీ, నెలలు నిండకుండానే పుట్టినప్పుడు ఆ నవజాత శిశువులో అనేక సమస్యలు కనిపించే అవకాశం ఉందని అన్నారు. ఒకప్పుడు నెలలు నిండని పిల్లలకు చికిత్స అంతంత మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు ఆధునిక వైద్యంతో అన్ని రకాల రక్షణ ఏర్పాట్లు అందు బాటులోకి వచ్చాయని తెలిపారు. ఇండి యన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్ (ఐఏపీ) తిరుపతి జిల్లా అధ్యక్షులు డా. ఏఆర్ రెడ్డి మాట్లాడుతూ... విలక్షణమైన మన ప్రకృతిలో ప్రతీ అంశానికి కాల

- మిగతా 2లో..

# 5కే వాక్ విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

వ్యవధి ఉంటున్నట్టే అమ్మ గర్భంలో బిడ్డగా ఎదిగి పరిపూర్ణమైన శిశువుగా రూపుదిద్దుకుని ఆపై మన లోకంలోకి రావడానికి నవ మాసాల సమయం పడుతుందని అన్నారు. అంకుర హాస్పిటల్స్ తిరుపతి మెడికల్ డైరెక్టర్ డా. వంశీ కృష్ణ మాట్లాడతూ.... ప్రతి సంవత్సరం సుమారుగా మిలియన్ల మంది పిల్లలు ముందస్తుగా పుడుతున్నారని లెక్కలు చెపుతున్నాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జన్మించిన మొత్తం 10 మంది శిశువులలో ఒకరు ప్రీటర్మ్ బేబీ ఉన్నారని డా.వంశీ కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఐఏపీ ట్రెజరర్ డా.సతీష్ బిల్లా, డాక్టర్ తేజస్విని, డాక్టర్ దినేష్, డాక్టర్ పృథ్వి, డాక్టర్ రవిచంద్ర, డాక్టర్ పార్థసారథి, డా. రవిచంద్ర పాల్గొన్నారు.

# మోడీకి నైజీరియా పురస్కారం

(మొదటిపేజీ తరువాయి)

మరింత పటిష్టం చేయడం, విస్తృతంగా మార్చడంపై ఈ సమావేశాల్లో చర్చించినట్లు మోడీ చెప్పారు. ఆర్థిక, ఇంధనం, వ్యవసాయం, భద్రత, సాంస్కృతిక రంగాల్లో కొత్త అవకాశాలను గుర్తించినట్లు చెప్పారు. భారత్-నైజీరియా మొత్తం ఆఫ్రికా ఖండంలోని ప్రజల శ్రేయస్సు కోసం కలిసి ముందుకు సాగుతాయని, ప్రపంచ ప్రయోజనాలకు-ప్రాధాన్యతలకు ప్రాముఖ్యత నిస్తాయని అన్నారు. 2007లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ పర్యటన తరువాత నైజీరియాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే మొదటిసారి. నైజీరియా పర్యటన తరువాత మోడీ బ్రెజిల్‌కు వెళ్ళనున్నారు. అక్కడ నుంచి గయానా పర్యటనకు వెళ్తారు.

# మాది సెక్యులర్ పార్టీ

(మొదటిపేజీ తరువాయి)

విద్యాసంస్థలు పెరుగుతున్నాయి, యువత చదువుకుంటున్నారు కానీ ఉద్యోగాలు లేవు. మహారాష్ట్రలో ఇటువంటి సమస్యలు చాలా ఉన్నాయి. వాటన్నింటినీ పక్కదోవ పట్టిస్తూ.. ఫడ్నవీస్ ఓటు జీహాద్ అనే పదాన్ని ఉపయోగించి మతపరమైన విభేదాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారు" అని పవార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 20 ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 23న కౌంటింగ్ జరగనుంది.

# సినీనటి కస్తూరికి రిమాండ్

## - పుళల్ కేంద్ర కారాగారానికి తరలింపు



**తమిళనాడు -సూర్య వాస్తవం :** తమిళనాడులో స్థిరపడ్డ తెలుగువారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసుకు సంబంధించి.. సినీ నటి కస్తూరిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి విదితమే. తాజాగా ఈ కేసు విచారించిన ఎగ్మోర్ మెట్రోపాలిటన్ న్యాయస్థానం 12 రోజుల పాటు ఆమెకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆమెను పుళల్ కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ నెల 29 వరకు ఆమె రిమాండ్‌లో ఉండనున్నారు. నవంబర్ 3న చెన్నైలోని బ్రాహ్మణ సమాజ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి.. తమిళనాడులో ఉంటున్న తెలుగు ప్రజలు 300 ఏండ్ల క్రితం తమిళ రాజుల భార్యలకు సేవలు చేయడానికి వచ్చారని, కానీ ఇప్పుడు ఆ తెలుగోళ్లే తమిళ వాళ్లమని చెప్పుకుంటూ చలామణీ అవుతున్నారని వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ పెను దుమారం రేపాయి.

# చలో శ్రీకాకుళం గోడ పత్రికల విడుదల



**టెక్కలి-సూర్య వాస్తవం:** టెక్కలి స్థానిక అంబేద్కర్ భవన్లో చలో శ్రీకాకుళం గోడ పత్రిక ప్రారంభించి, 29న ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ర్యాలీ, బహిరంగ సభ కు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సి మరియు ఎస్టి రిజర్వేషన్ల వర్గీకరణ పోరాట సమితి టెక్కలి నాయకులు తెలిపారు. దీనిలో భాగంగా నాయకులు బ్రోకర్ నారాయణరావు, చల్ల రామారావు అట్ల రాహుల్ కుమార్ కామేశ్వరరావు , దా లయ్య తారక్ గద్దయ్య జర్జాన బాబురావు, లోకనాథం సంజీవరావు కసవయ్య చిన్నవాడు చంద్రశేఖర్ సూర్యనారాయణ శ్రీనివాసు పీసా దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆధార్ కార్డు తప్పనిసరి

**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్**




**కర్నూలు క్రైం - సూర్య వాస్తవం:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కర్నూలు టు టౌన్ పోలీసుస్టేషన్ , కొత్తపేట దగ్గర గల ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు తమతో పాటు తప్పని సరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని , జిల్లా ప్రజలు ఇది గమనించి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# అధికార లాంఛనాలతో రామ్మూర్తి అంత్యక్రియలు





(మొదటిపేజీ తరువాయి)

మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. 3.50 గంటలకు నారా రోహిత్, నారా గిరీష్ తండ్రి చితికి నిప్పంటించారు. కాగా, అంత్యక్రియలకు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరై రామ్మూర్తినాయుడికి నివాళులు అర్పించారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, హీరోలు నాగశౌర్య, రాజేంద్రప్రసాద్, మోహన్ బాబు, మంచు మనోజ్, నిర్మాత ఎన్‌వీ ప్రసాద్, మాజీ మంత్రులు అమరనాథ్‌రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కొత్తపల్లి సుబ్బా రాయుడు తదితరులు రామ్మూర్తి నాయుడి భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణమాదిగ స్వయంగా డప్పు కొట్టి నివాళులర్పించారు.

సోదరుడి అంత్య క్రియలకు హాజరైన చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ విషణ్ణ వదనాలతో కనిపించారు. నారావారిపల్లిలో స్వగృహానికి వచ్చింది మొదలు అంత్యక్రియలు ముగిసి తిరిగి ఇంటికి చేరేవరకు వారు మౌనంగానే ఉన్నారు. పార్థివ దేహం వద్ద పినతండ్రి తనయులు రోహిత్, గిరీష్ విలపిస్తుండగా లోకేశ్ వారి పక్కనే కూర్చుని అనున యించారు. తమ్ముడి పార్థివదేహాన్ని అంతిమయాత్రకు కదలించినపుడు, అంత్య క్రియల సందర్భంలోనూ చంద్రబాబు కన్నీటి పర్యంతమయ్యారు. తమ్ముడి అంత్య క్రియల కోసం ఆదివారం నారావారిపల్లి వచ్చిన సీఎం చంద్రబాబు సోమవారం సాయంత్రం దాకా ఇక్కడే ఉండనున్నారు. సతీమణి భువనేశ్వరి, తనయుడు లోకేశ్ కూడా ఆయనతో పాటే నారావారిపల్లిలో ఉంటారు.









# హైందవ శంఖారావానికి తరలిరండి




**పాతపట్నం-సూర్య వాస్తవం:** దేవాలయాలను రక్షించుకుందామని నినాదంతో విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన హైందవ శంఖారావానికి ప్రతి హిందువు తరలి రావాలని పాతపట్నం నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు పిలుపునిచ్చారు. జనవరి న విజయవాడలో జరగబోయే ఈ శంఖారావానికి సంబంధించి న సన్నాహక సదస్సు ఆదివారం పాతపట్నంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ.... దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించే లాగా వాటి నిర్వహణలో సంస్కరణలు తేవాలని పిలుపునిచ్చారు. హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి ,రక్షణ , సమాజ సంరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ హైందవ శంఖారావానికి మద్దతుగా 9240015333 నంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సోదరుడికి నివాళులు




**టెక్కలి-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు మరియు చంద్రగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అయినటువంటి నారా రామ్మూర్తి నాయుడు. అనారోగ్యంతో స్వర్గస్తుడైన కారణంగా, టెక్కలి మండల టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడుకు నివాళులర్పించారు. కార్యక్రమంలో టెక్కలి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్ మట్టా పురుషోత్తం, కోళ్ల కామేష్ ,రెయ్యి ప్రీతిష్ చంద్ర, సోడిముడి శివ కిరణ్, తెలగువలస అప్పన్న, కోనారి శ్రీను, గుంటు రౌతు వైకుంఠ రావు, దొడ్ల గౌతం ,పొట్నూరు శంకర్, కరుకోలా లక్ష్మణ్, మరియు కార్యకర్తలు నివాళులర్పించారు.

# హైందవ సమావేశంపై సమావేశం



**పత్తికొండ -సూర్య వాస్తవం:** పత్తికొండ మండలోని దూదేకొండ గ్రామంలో హైందవ శంఖారావ సభకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. హైందవ సభకు హిందువులు సోదరులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, రమేషు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికొండలో ఘనంగా 2వ అయ్యప్ప స్వామి పడిపూజ



**పత్తికొండ -సూర్య వాస్తవం:** పత్తికొండ లోనీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నాడు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతిపూజ, లక్ష అర్చన, పంచామృతాభిషేకం సుబ్రహ్మణ్యం స్వామి నవగ్రహాలు అమ్మవారి అభిషేకం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అన్నదానం కి దాత చౌడప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

## నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడికి నివాళులు



**కడప - సూర్య వాస్తవం:** నారా వారి పల్లెలో సోదరుడు పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, అంత్య క్రియలలో సీఎం చంద్రబాబు నాయుడు, కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** మండలంలోని బుగ్గలేటిపల్లి - కొత్తపేట సమీపంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి అభిషేకాలు నిర్వహించిపట్టు వస్త్రాలతో అలంకరించారు. కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని జంతుబలులు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గలపచ్చని చెట్ల మధ్య బంధుమిత్రులతో విందు భోజనాలను ఆరగించారు. అలాగే ఆలయ సమీపంలోని వీరభద్ర స్వామి, అక్కదేవతలు, వైద్యనాథేశ్వరుడు, ఆంజనేయ స్వామి, సాయిబాబాలకు ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు.

## వివాహ రిసెప్షన్లో జర్నలిస్టుల బృందం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** తల్లం వారి వివాహ రిసెప్షన్లో జర్నలిస్టుల బృందం తల్లం వెంకట నాగప్రసాద్ గుప్తా (సీనియర్ ఆంధ్రజ్యోతి అర్బన్ రిపోర్టర్) కుమార్తె వివాహ విందు భోజన కార్యక్రమం మైదుకూరు పట్టణ నంద్యాల రోడ్డులోని కె.ఎస్.ఆర్ (జిల్లాలో ప్రసిద్ధి చెందిన కశెట్టి కళ్యాణ మండపం) లో అంగరంగ వైభవంగా జరిగింది. మైదుకూరు ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా జర్నలిస్టుల బృందం కలవడం జరిగింది.

## అమీన్ పీర్ దర్గాను సందర్శించిన వైసీపీ నేత



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** పవిత్రత, ఆధ్యాత్మిక చింతనకు కేంద్రమైన కడప అమీన్ పేర్ పెద్ద దర్గాను మదనపల్లె నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి నిసార్ అహ్మద్ శనివారం రాత్రి సందర్శించారు. ఉరుసు ఉత్సవంలో పాల్గొని చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కడప అమీన్ పీర్ దర్గా సందర్శన ఆధ్యాత్మిక చింతనకు ప్రసిద్ధి అన్నారు. ఈ నెల 16 నుంచి 21 వరకు జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సామాన్య ప్రజలతో పాటు రాజకీయ నాయకులు, సినీ తారలు, క్రీడాకారులు ఇలా అన్ని రంగాలకు చెందిన వారు దర్గాను సందర్శించడం విశేషం అన్నారు. కుల, మత, భాష, ప్రాంతం అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలు దర్గాను సందర్శించడాన్నిఅదృష్టంగా భావిస్తారన్నారు. అనంతరం మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, ప్రముఖ గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ తో కలిసి చాదార్ అందించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## అమ్మవారి ఆలయానికి స్థల దానం



**పలాస - సూర్య వాస్తవం:** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అంటారు. ఆ మాటను నిజం చేశారు శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, గోవిందపురం గ్రామానికి చెందిన కుటుంబాలు తమకు ఉన్న విలువైన స్థలాన్ని గుడి కోసం దానం చేసి పెద్ద మనసు చాటుకున్నారు. అమ్మవారి దైవ కార్యక్రమంలో స్థలం సరిపోక ఇబ్బందులు రావడంతో గుడి చుట్టు వైపులా ఉన్న స్థలాన్ని సంబంధించిన కుటుంబాలతో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గుడికి స్థలం సుమారుగా (పొడవు-75 ఐ అ" వెడల్పు 50 అ") స్థలం ఇవ్వడానికి కర్ని రమణ, పుచ్చ ఈశ్వరరావు, సైని చినబాబు, సైని శ్రీను, సైని ముఖలింగం, సైని భాస్కర్ రావు, సైని రమేష్, సైని తిరుపతి కుటుంబాలు ముందుకు వచ్చారు. వెంటనే ఈశ్వరరావు మరియు రమణ జెసిబిని తెప్పించి ఆ స్థలంలో ఉన్న కొబ్బరి మొక్కలు, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. త్వరలో గ్రామ పెద్దలతో సమావేశమై గుడి అభివృద్ధికి కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు.

# బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

**రాయచోటి - సూర్య వాస్తవం:** బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలేశారని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజుల భాస్కర్ అన్నారు.ఆదివారం అయన రాయచోటి పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ప్రజలను మభ్యపెట్టి ఎన్నో రకాల హామీలను ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే హామీలను మరిచారన్నారు.ముఖ్యంగా 16 వేలకు పైగా ఉద్యోగాలతో మెగా డీఎస్సీ అని చెప్పి పరీక్షలు జరపకుండా వాయిదాలు వేసుకుంటూ కాలయాపన చేస్తూ నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో అధికారంలో వున్న టిడిపి కూటమి,ప్రతిపక్ష వైకాపా పార్టీలు రెండు దొందూ దొందేనే అన్నారు. వైసీపీ ప్రభుత్వం అప్పులు చేసి కుప్పలు పెడితే టిడిపి కూటమి ప్రభుత్వం అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలను



అమలు చేయడంలో విఫలమైందన్నారు. అంతేగాక ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ఊసే లేక పోవడం బాధాకరమన్నారు.తల్లికి వందనం హామీకి రూ.12,600 కోట్లు కావాల్సి వుండగా బడ్జెట్లో కేవలం రూ.5,387 కోట్లు మాత్రమే కేటాయింపు చేయడం చూస్తే ఆ పథకం అమలు ప్రశ్నార్ధకమేనన్నారు. అంతేగాక అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలంటే రూ.10,717 కోట్లు అవసరం ఉండగా రూ.4,500 కోట్లు మాత్రమే కేటాయించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశ పెడతామని గొప్పలు చెప్పి నేటికీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి బడ్జెట్ లో కేటాయింపులు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్ల చొప్పున ఉచిత గ్యాస్ అందిస్తామని చెప్పి ఆర్భాటంగా దీపావళి పండుగ రోజున ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కాకపోవడంతో పలువురు సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.అలాగే బీసీ,యస్సీ,ఎస్టీ,మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ పథకానికి బడ్జెట్లో కేటాయింపులు చేయలేదన్నారు.రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇస్తానని చెప్పి ఇంతవరకు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం రైతులను మోసం చేయడమేనన్నారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వైభవంగా కడప పెద్దదర్గా గంధోత్సవం





**కడప బ్యూరో - సూర్యవాస్తవం:** కడప, దేశంలోనే ప్రసిద్ధ సూఫీ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన కడప, అమీన్‌పీర్ పెద్దదర్గాలో వెలసిన హజరత్ సూఫీ సరమస్తసాని చల్లాకష్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరీఫుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిస్టివుల్ ఖాద్రి ఉరుసు ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవం శనివారం పెద్ద దర్గాలో సూఫీ సర్ మస్త్ సాని చిల్లా కష్ ఆరిఫుల్లా మహమ్మద్ మొహమ్మద్ మొహమ్మద్ ఉల్ చిష్తి ఉల్ ఖాదరి వారి గంధ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉరుసులో భాగంగా మొదటగా సాయంత్రం ఐదు గంటలకు అమీన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. సాయంత్రం 6 గంటల 15 నిమిషాలకు పీఠాధిపతి గారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మలంగ్ షా ను ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పీఠ్ పీఠంపై కూర్చో పెట్టారు. రాత్రి 9:30 గంటలకు గంధ మహోత్సవం ప్రారంభమైంది. పీఠాధిపతి స్వగృహం నుండి గంధకలశం తీసుకొని వచ్చి స్వామివారి మజార్ మీద సమర్పించి ఫతేహా సమర్పించారు. రాత్రి 11 గంటలకు ప్రముఖ ఖవ్వల్ అక్రమ్ అస్లం చే గొప్ప ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు ఏఆర్ రెహమాన్ పెద్ద దర్గా ఉరుసు గంధ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష, ఎఆర్.రెహమాన్, సీనియర్ నాయకులు సుభాన్ భాష, కార్పొరేటర్లు మొహమ్మద్ షఫీ, జహీర్, మహమ్మద్ రఫీ, జిలాన్, జఫ్రుల షంషేర్, చాక్లెట్ గౌస్, నాయకులు జమీల్, షేక్ ఉమర్, పవర్ అల్తాఫ్, ఇబ్రహీం మియా, మాస్టర్ అహ్మద్, నందలూరు ఫయాజ్, అఖిల్, మున్నా, గయాజ్, గులాం గౌస్, అబ్దుల్ రావ్, సమీర్, నగర ప్రముఖులు ఫకీర్లు ఇతర దర్గాల పీఠాధిపతులు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

# నాదెండ్ల మనోహర్‌ను కలిసిన గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి

**మైదుకూరు - సూర్య వాస్తవం:** రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు శాఖ మాత్యులు జనసేన పార్టీ పీ ఎ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ని రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన పార్టీ మైదుకూరు నియోజకవర్గం సీనియర్ నాయకుడు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి.సమావేశం సందర్భంగా మంత్రివర్యులు మా గురు సమానులు తొలినుంచి నన్ను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న మనోహర్ గారు జిల్లాలోని రాజకీయాలపై మరీ ముఖ్యంగా ఆయన ఆదీనంలోని పౌర సరఫరాల శాఖలో మార్పులు జిల్లాలో కనిపించాయా అని వాకబు చేశారు.మైదుకూరు నియోజకవర్గం పరిధిలో చోటు చేసుకుంటున్న చౌక బియ్యం అక్రమ రవాణా పై అధికారులు చేసిన దాడులు, తదుపరి ఒప్పందం లాంటి అంశాలపై క్లుప్తంగా వివరించడం జరిగింది. పార్టీ ఆవిర్భావం నుండి మరీ ముఖ్యంగా పార్టీని




నమ్ముకుని నియోజకవర్గం స్థాయిలో పార్టీకి అండగా నిలపడ్డ ప్రతీ కార్యకర్తకు నాయకులకు అతి త్వరలో తగిన గుర్తింపుఇస్తూ పార్టీ ఎదుగుదలకుసహకరించని అడ్డుగా వున్న వ్యక్తులకు తగిన గుణపాఠం నేర్పే విధంగా పార్టీలో ప్రక్షాలన ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడుతూ అదే విధంగా జనసేన పార్టీ బలోపేతానికి తద్వారా చుట్టూ వున్న కార్యకర్తలకు అండగా నిలబడుతూ కృషి చేయాలనీ స్థానిక శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి అండతో మీలాంటి స్థానిక నాయకులు బలపడాలని ఆకాంక్షించారు.మినిస్టర్ మనోహర్ గారిని కలిసిన ప్రతీ సందర్భంలో ఆయన మాటలతో ఇచ్చే భరోసాతో నూతన ఉత్సాహంతో పార్టీ అభ్యున్నతికి మరింత బలంగా పనిచేసే ప్రేరణ మనలో కలుగుతుందని చెప్పుకొచ్చారు.

# అంజీర పండ్లతో అంతులేని ఆరోగ్యం

**దువ్వూరు - సూర్య వాస్తవం:** మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంటే ఆరోగ్యకరమైన పదార్థాలను,పండ్లను ఆహారంలో భాగంగా తిసుకోవాలి. ఇక మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి పండ్లు ఎంతగా దోహదం చేస్తాయో మనకందరికీ తెలుసు. ప్రతి ఒక్కరూ ఏ సీజన్లో లభించే పండ్లను ఆ సీజన్ లో తినడం తో పాటు తప్పనిసరిగా తినాల్సిన కొన్ని పండ్లు ఉన్నాయి. ఇక అటువంటి పండ్లలో అంజీర పండ్లు ఒకటి. అంజీర పండ్లతో ఆరోగ్యం, అంజీర పండ్లలో విటమిన్లు, మెగ్నీషియం, పొటా షియం, కాల్షియం, ఐరన్, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్లు, ఫైబర్ ఇలా మన శరీరానికి కావలసిన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి అంజీర పండ్లను ప్రతిరోజు తినడం వల్ల శరీరానికి కావలసిన శక్తి అందుతుంది. మన శరీరం ఉత్సాహంగా ఉంటుంది. అంజీర పండ్లను నీళ్లలో నానబెట్టుకుని తింటే ఎంతో ఆరోగ్యం వస్తుంది. అంజీర పండ్లతో బరువుకు చెక్ ప్రతిరోజు ఉదయం నిద్ర లేచిన వెంటనే నానబెట్టుకున్న అంజీర పండ్లను తినడం వల్ల మన ఆరోగ్యం మరింత మెరుగుపడుతుంది. అంజీర పండ్లు తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు మన జీర్ణ వ్యవస్థ అంజీర పండ్లు మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. మూలశంఖ వంటి



వ్యాధులను నయం చేస్తాయి. మనం బరువు తగ్గడానికి, మన శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ ను కరిగించడానికి అంజీర పండ్లు ఎంతగానో పనిచేస్తాయి. హైబీపీ, డయాబెటిస్ కు అంజీరా పండ్లు అంజీర పండ్లు తినడం వల్ల బరువు అదుపులోకి వస్తుంది. హైబీపీ తగ్గుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు సైతం అంజీర పండ్లను తినవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు అంజీర పండ్లను ప్రతిరోజు తింటే షుగర్ లెవెల్స్ కంట్రోల్ లోకి వస్తాయి. గుండె సంబంధిత వ్యాధులకు, నెలసరి సమస్యలకు, కిడ్నీ సమస్యలకు అంజీర పండ్లు ఎంతో బాగా పనిచేస్తాయి. ఆడవారికి, మగవారికి సంతానలేమి సమస్యను తగ్గించే అంజీరా అంజీరా పండ్లు రక్తహీనతను తగ్గించి శరీరాన్ని నిత్యం ఉత్సాహంగా ఉంచడానికి. దోహదం చేస్తాయి. సంతానలేమి సమస్యతో బాధపడేవారు అంజీర పండ్లు తింటే మంచిది. అంజీర పండ్లు తినడం వల్ల పురుషులలో వీర్యం వృద్ధి జరుగుతుంది. స్త్రీలలో అండోత్పత్తి సమస్యలు తగ్గుతాయి. ఇక ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న అంజీర పండ్లను మనం ఆహారంలో భాగం చేసుకోవడం ఎంతో మంచిది.

# ప్రజలకు అవాస్తవాలు చెప్పడం సరికాదు



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రజలకు అవాస్తవాలు చెప్పడం సరికాదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు కేవలం అసత్యాలతో తనపై విజయం సాధించారని, తిరిగి అధికారంలోకి వచ్చాక కూడా వాటినే నమ్ముకున్నారని విమర్శించారు. తాను ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తుత ఎమ్మెల్యే తనవిగా పేర్కొంటున్నారని, వాటిని పూర్తి చేస్తే సంతోషకరమన్నారు. జగన్ ప్రభుత్వం 6లక్షల 46 వేల కోట్ల రూపాయల అప్పు చేసిందని బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం తెలిపిందని, ఇందులో 4 లక్షల కోట్ల రూపాయలు 2014-19 లో చంద్రబాబు నాయుడు చేసిందే అన్నారు. జగన్ చేసిన 2లక్షల 46 వేల కోట్ల రూపాయలు ప్రజలకే ఇచ్చారని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణంతో పాటు కొత్తపల్లె, గోపవరం, సోములవారిపల్లె, దొరసాని పల్లె పంచాయతీ ప్రజలకు కలిపి 13,478 ఇల్లు, మొత్తం నియోజకవర్గానికి 23000 ఇళ్ళు మంజూరు చేశామని స్పష్టం చేశారు. 2014 టిడిపి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లు ఒకటి కూడా పూర్తి కాలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో కేవలం సామాజిక ఫించన్ల పెంపు మాత్రమే అమలు చేశారని, ఉచిత గ్యాస్ కూడా షరతులతో అమలు చేశారని, ఉచిత ఇసుక విషయమై కలెక్టర్ ద్వారా అధికారిక ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. గతంలో తమ పార్టీ అధికారంలో వున్న సమయంలో టిడిపి నాయకులు తాను ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యక్రమాలు చేసినట్లు ఆరోపించారని, వాటిని ప్రస్తుత వారి కూటమి ప్రభుత్వ హయాంలో అయినా నిరూపించాలన్నారు. తాను ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణకు, ప్రొద్దుటూరు లో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు 6 నెలల సమయం కేటాయించానని, అంతేకానీ తాను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి లాలూచీ పడినట్లు పలువురు చేసిన ఊహాగానాలలో నిజం ఎంతమాత్రం లేదన్నారు. ఇప్పటికైనా నిజాయితీగా మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు లావణ్య, సత్యం, నాగేంద్ర, మునివంశీధర్ రెడ్డి, నాయకులు భీమునిపల్లె నాగరాజు, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్యాన్ని అందించడమే మానవత ధ్యేయం



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడమే మానవత ధ్యేయమని మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ మానవత సేవా కార్యక్రమాల్లో భాగంగానే ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాయచోటికి చెందిన వెంకటేశ్వర మల్టీ స్పెషలిటీ హాస్పిటల్,కోణంపేటలో నూతనంగా నిర్మించిన ధన్వి నారాయణ హాస్పిటల్ వారి సౌజన్యం ఎంతో సహృదయంతో రోగులకు సేవలు అందించారాని కొనియాడారు. అనంతరం కేంద్ర కమిటీ సభ్యులు ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మానవత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచితంగా బాడీ ఫ్రీజర్లను,శాంతి రథాన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహనా కల్పించడం, బహుమతులను ఇచ్చి ప్రోత్సాహించడం జరుగు తొందన్నారు. ఈ వైద్య సేవకార్యక్రమంలో డా. వెంకటేశ్వరరెడ్డి, భువనేశ్వరి, స్వాతిరెడ్డి, జానకిరామ్, హరిశ్రీ,ఎలుగోటి శ్రావణి, ప్రసాదబాబు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మానవత చెర్మెన్ బాలసుబ్రమణ్యం, జిల్లా కన్వీనర్ శివయ్య, అధ్యక్షుడు షఫీనాయక్, రవిశంకర్, రాముడు, చైతన్య రెడ్డి, గోపాల్, సాయిచరణ్, రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండలం వ్యాప్తంగా అనేక గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వారి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి గారి సూచన మేరకు లక్కిరెడ్డిపల్లె మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పండగల 2024-26 సంవత్సరాల గాను సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. యనమల మదన్ మోహన్ మండలంలోని పలు గ్రామాలలో గ్రామ నాయకులు సహకారంతో ప్రతి పల్లెలో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వం వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ ప్రజల చేత స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేపించారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో లక్కిరెడ్డిపల్లి మండలంలో 7 వేల పైగా సభ్యత్వలు నమోదు చేసి మొదటి స్థానంలో ఉందన్నారు.ప్రతి ఒక్కరి చేత సభ్యత్వాలు నమోదు చేసి తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో పటిష్టం చేయాలని పలు గ్రామాల్లో గ్రామ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫి నాయక్, హేమంత్, మక్షుద్, ముక్తార్ అహ్మద్, మల్లికార్జున, సుధీర్, జనార్దన్ రెడ్డి, మూగి వెంకటరమణ, బోనాల ధన, వెంకటరమణ తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# బసినికొండలో భార్యాభర్తలపై దాడి



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** బసినికొండలో నీళ్ల ట్యాంకు నిర్మాణం పనులు చేస్తున్న భార్యా భర్తలపై ప్రత్యర్థులు కర్రలతో దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఘటనపై బాదితులు తాలుక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లె బసినికొండలోని పాతూరులో కాపురం ఉంటున్న మురళి(41) గాయత్రి (31) లు అదే కాలనీకి కొత్తగా ప్రభుత్వం మంజూరు చేసిన నీళ్ల ట్యాంకు నిర్మాణం పనులు చేయిస్తుండగా, కస్పాలో ఉండే ఆర్టీసీ శంకర, అతని కొడుకులు చిన్న, కన్న తదితరులు నీళ్ల ట్యాంకు నిర్మాణం పనులు చేపట్టారాదని అడ్డుకొని గొడవకు దిగారు. వారు వినకుండా పనులు చేయిస్తుండడంతో రెచ్చిపోయి కర్రలతో విచక్షణారహితంగా భార్యాభర్తల పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితులను స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. దాడిపై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సిఐ కళా వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రామ్మూర్తినాయుడు మరణం పార్టీకి తీరని లోటు



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ శాసనసభ్యులు నారా రామమూర్తి నాయుడు మరణం పార్టీకి తీరని లోటని ప్రొద్దుటూరు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నెహ్రూరోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భువి కైలాసం అమృతేశ్వరాలయం

**- అష్టాదశ శక్తి పీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు దర్శించవచ్చు**

**- కార్తీక మాసంలో విశేష పూజలు**





**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** పెన్నానది తీరంలో నిర్మించిన శ్రీ అమృతేశ్వరాలయం భువి కైలాసం గా ప్రసిద్ధి చెందింది. మహాశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు, అమ్మవారి అష్టాదశ శక్తిపీఠాలు ఒకే చోట భక్తులకు దర్శనమిస్తాయి. అమృతేశ్వరస్వామి త్రిశూలం, రుద్రాక్ష, నాగాభరణం, డమరుకం దారుడై పులి చర్మంపై పద్మాసన స్థితిలో విగ్రహాన్ని రూపొందించారు. ఇరువైపుల సింహం నోరు తెరిచినట్లుగా కొండ గుహలను ఏర్పాటు చేసి వీటి మధ్య దేశంలోని అత్యంత ప్రాముఖ్యత పొందిన ద్వాదశ జ్యోతిర్లింగాలను ప్రతిష్ఠించారు. అమృతేశ్వరస్వామి విగ్రహం ముంద నీటి మధ్యలో నిర్మించిన గర్భగుడిలో ఘర్ నుంచి తెప్పించిన మరకత లింగాన్ని ప్రతిష్ఠించారు. జలపాతం చుట్టు భూగర్భంలోనే అష్టాదశ శక్తి పీఠాలైన అమ్మవారి విగ్రహాలను కొలువుంచారు. ప్రతినిత్యం స్వామి, అమ్మవార్లకు విశేష అభిషేకాలు, అర్చనలు శాస్త్రయుక్తంగా చేస్తున్నారు. పట్టణంతో పాటు పలుప్రాంతాలకు చెందిన, ఆలయం వైపుగా వెళ్లే భక్తులు తప్పకుండా స్వామివారిని దర్శించి పూజలు చేస్తుంటారు. కార్తీక మాసంలో మహాశివుని రూపాలైన ద్వాదశ జ్యోతిర్లింగాలను ఒకేచోట దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరుతున్నారు.

**కార్తీకమాన ప్రత్యేక పూజలు:** కార్తీకమాసం సందర్భంగా మరకతలింగేశ్వరునికి కాశీగంగా జలంతో అభిషేకం, రుద్రాభిషేకం చేస్తున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, జలలింగం, నవరత్నలింగం, అష్టాదశ శక్తిపీఠాలకు విశేష పూజాకార్యక్రమాలను వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం భక్తులు కార్తీక దీపాలను వెలిగిస్తున్నారు.

# మాజీ సర్పంచ్ శానంపల్లి వెంకటసుబ్బయ్యనాయుడు దశదినం



**రాయచోటి - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లి మండలం, నారాయణ రెడ్డి పల్లి గ్రామం ఎర్రగుంట్లకు చెందిన నార ఎర శానంపల్లి ముయుడు ల తండ్రిగారైన) మాజీ సర్పంచ్ శానంపల్లి వెంకటసుబ్బయ్య నాయుడు దశదిన కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు( గుట్ట బాబు) ఈ కార్యక్రమంలో రామచంద్ర నాయుడు, నరసింహ నాయుడు , నాయుడు, రమణా నాయుడు, రమేష్ నాయుడు, వేదుక చలపతి, గురిగింజ కుంట శివకుమార్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, ముద్దుశెట్టి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ విప్ మాధవికి అభినందనలు



**దువ్వూరు - సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులై మొదటిసారి కడప నగరానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యురాలు రెడ్డప్పగారి మాధవి రెడ్డిని, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డిని వారి నివాసంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘము రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పూల బొకే అందించి, దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘము సబ్యులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాను అడ్డుకున్న తండ్రీ కొడుకులపై ఇనుప రాడ్లతో దాడి



**మదనపల్లె క్రైమ్ - సూర్యా వాస్తవం:** భూ కబ్జాను అడ్డుకున్న తండ్రి కొడుకుల పై ప్రత్యర్థులు ఇనుప రాడ్లతో దాడి చేసినట్లు సీఐ రాజారెడ్డి తెలిపారు. ఘటనకు సంబంధించి సీఐ తెలిపిన వివరాల మేరకు.. బి కొత్తకోట మండలం, కాండ్లమడుగు క్రాస్, కోటా ఊరులో రైతు రామచంద్రకు రెండు ఎకరాల భూమి ఉంది. ఆదివారం స్థానికంగా ఉన్న టి.నారాయణ, కృష్ణప్ప, నాగరాజా, వెంకటేష్, సుధాకర్ దౌర్జన్యంగా ఆ భూమిని కబ్జాచేయడానికి యత్నించారు. గమనించిన భూమి యజమాని రామచంద్ర, భాస్కర్ వెంటనే వెళ్లి భూ కబ్జాను అడ్డుకున్నారు. ఆ గ్రహించిన టి. నారాయణ వర్గీయులు పలువురు కలసి ముకుమ్మడిగా ఇనుప రాడ్లు, కర్రలతో తండ్రి కొడుకులపై విచక్షణ రహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను కుటుంబీకులు చికిత్సల నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. సీఐ అదేశాలతో పోలీసులు బాధితుడిని విచారించి కేసు నమోదు అనంతరం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆటో బోల్తా కూలీలకు తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** కూలి పనులకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న కూలీల ఆటో బోల్తాపడి ఇద్దరు మహిళా కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన పెద్ద మండ్యం మండలంలో ఆదివారం సాయంత్రం 5గంటలకు జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని వెలిగల్లుకు చెందిన సరోజమ్మ (60), అదే ఊరికి చెందిన ఈశ్వరమ్మ(49) మరో ఐదుగురు మహిళలు కలిసి తురకపల్లికి కూలి పనుల కోసం ఆటోలో వెళ్లారు. సాయంత్రం పనులు ముగించుకుని అదే ఆటోలో ఇంటికి వస్తుండగా, మార్గ మధ్యంలోని వెలిగిల్లు సమీపాన ఉన్న హంద్రీనీవా కాలువ వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడి ఇద్దరు మహిళలు గాయపడ్డారు. గాయపడ్డ వారిని వెంటనే చికిత్సల నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నారు.

# నారా రామ్మూర్తి నాయుడు మృతికి అశ్రునివాళి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల నాయకుడు యనుముల మదన్మోహన్ మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని తెలిపారు.రామ్మూర్తి నాయుడు తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించారని ఆయన సేవలు ఎన్నటికీ మరవలేమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండే శ్రీను, హేమంత్, మక్సూథ్, ముక్తార్ అహ్మద్, గంట వెంకట కృష్ణయ్య, ఏ టు జెడ్ విశ్వం, మల్లి, ఓబులేసు, అలీ, రియాజ్, డీలర్ అన్వర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నారా రామమూర్తి నాయుడుకి నివాళి



**కడప - సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ రాజంపేట కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో దివంగత నేత నారా చంద్రబాబు నాయుడు సోదరుడు అయిన రామమూర్తి నాయుడుకి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆయన శాసన సభ్యుడు అయినప్పుడు నేను కడప జిల్లా ప్రధాన కార్యదర్శిని అని వారితో తనకెంతో అనుభందం ఉన్నదని అన్నారు. కాణిపాకం దేవాలయం వీరి సమయం లోనే బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, గీతాంజలి విద్యాసంస్థలు వెంకటరమణ, వెంకటేశ్వర్లు నాయుడు, డాక్టర్ నవీన్ కుమార్, శామీర్ భాష, నాగేశ్వర్‌రావు, రమేష్, రమణ, నరసింహులు, సంజీవ రావు, కొండయ్య నాయుడు, సుబ్రమణ్యం, దామోదర్ నాయుడు, పత్తిపాటి రవి, దగ్గుపాటి రవి, సుబ్బ నరసయ, చెంగరావు, ఈశ్వరయ్య, అంజిబాబు, గోపాల్, ప్రేమ్ కుమార్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు మునుపు ఆర్టీసిబస్టాండ్ వద్ద గల శ్రీ షిర్డీ సాయిబాబా 25 సంవత్సరాల వేడుకల్లో వారి ఆహ్వానం మేరకు పాల్గొని అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. కాలు బెనికి విశ్రాంతి తీసుకుంటున్న ఎస్వీ నగర్ లోని గన్నే సుదర్శన్ ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్



**పామిడి - సూర్య వాస్తవం:** ఆదివారం రోజున పామిడి మండలం సొరకాయలపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు ఆహ్వానం మేరకు తొండపాడు బోలికొండ రంగస్వామి దేవస్థానం నందు ఆర్యవైశ్య కళ్యాణమండపం,లో జరుగు వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా,తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి మండల తెలుగుదేశం టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాస్ రెడ్డి, సొరకాయల పేట ఓబిరెడ్డి, అమాలి గోపాల్, మోహన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామ్మూర్తి నాయుడుకి నివాళులు



**గుత్తి - సూర్య వాస్తవం:** చంద్రగిరి నియోజకవర్గం, మాజీ శాసనసభ్యులు, రామ్మూర్తి నాయుడు, ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆదివారం రోజున అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, మరియు ఆనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, మరియు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, అధ్యక్షతన నివాళులు అర్పించడం జరిగినది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని టీడీపీ సీనియర్ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఏపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఏపీ రాష్ట్ర కార్యదర్శి టి. ఆదినారాయణ, మాజీ గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ గౌస్ మోద్దీన్, ఏపీ రాష్ట్ర గాండ్ల సాధికార ఛైర్మన్ గాండ్ల విశాలాక్షి, సంగా తేజస్వినిబీ పార్లమెంటు కమిటీ సభ్యులు సరిపుటి రమణ, సుదర్శన నాయుడు, నారాయణస్వామి యాదవ్, కురబ నారాయణస్వామి తెలుగుయువత కమిటీ సభ్యులు సుధాకర్ యాదవ్, వై వెంకటరామయ్య, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎస్ఐ చర్చి శత మహోత్సవం

**- హాజరైన గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు ఈశ్వర్**



**గుత్తి - సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్, సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ గుత్తి పట్టణం కోట కాలనీ నందు సి ఎస్ ఐ టౌన్ చర్చ్ 100 సంవత్సరాలు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ గుమ్మనూరు కుటుంబం మీకు ఎల్లవేళలా తోడుగా అండగా ఉంటుందంటూ, తెలియజేశారు. అదేవిధంగా చర్చ్ కమ్యూనిటీ హాల్‌కు, లక్ష రూపాయలు, విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్స్, తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి కార్యకర్తలు, జనసేన సైనికులు పాల్గొన్నారు.

## సభ్యత్వం వేగవంతం



**పామిడి - సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబానికి భరోసా రూ.100 రుసుముతో సభ్యత్వ నమోదు చేసుకోవా లని, పామిడి పట్టణ టిడిపి 13 వార్డులో బొల్లు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యత్వం నమోదు కార్యక్రమం పాల్గొని ప్రమాదవశాత్తు మరణించిన వారికీ బీమా సహాయం 2 లక్షల ఉండేదని ప్రస్తుతం 5 లక్షలకు పెంచారని మీ కుటుంబలకు భద్రత ఉంటుందని వెల్లడించారు. మరణించిన వారికి మట్టి ఖర్చులకోసం తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన పిల్లల కోసం ఉన్నత చదువులు అందిస్తుందని తెలియజేసి సభ్యత్వ నమోదును చేయించారు. ఈ కార్యక్రమం బొమ్మ మోహన్, కుమార్, హుస్సేన్ పేరా, భాస్కర్, పురుషోత్తం నారాయణస్వామి, దొడ్డప్ప, చంద్రశేఖర్ రెడ్డి వెంకట్రామిరెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**రాయదుర్గం టౌన్ - సూర్య వాస్తవం:** రాయదుర్గం స్థానిక ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు బంగి శివ,వలి ల అరెస్టును ఖండిస్తూ, పోలీసులు విద్యార్థి సంఘం నాయకుల అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తారని సమాచారం అందడంతో ఇంటి వద్ద ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ పట్టణ అధ్యక్షుడు వలి లను ఎస్ఐ బాలరాజు అదుపులోకి తీసుకున్నారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి సమస్యలను పరిష్కరించాలంటూ చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించడంతో ప్రభుత్వం ఓర్వలికే అరెస్టులకి దారి తీసింది అన్నారు. అరెస్టులకు భయపడేది లేదని విద్యార్థి సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు.

# రాయలసీమలో తొలిసారిగా 'లంగ్ టాక్స్'

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం:** రాయలసీమ ప్రాంతంలో తొలిసారిగా ఊపిరితిత్తుల సమస్యలపై వైద్యనిపుణుల్లో అవగాహన కోసం "లంగ్ టాక్స్" అనే సదస్సును నిర్వహించారు. ఆదివారం కిమ్స్ సవీరా ఆస్పత్రి ఆధ్వర్యంలో నగరంలోని సప్తగిరి సర్కిల్లోని అలెగ్జాండర్ లగ్జరీ హెూటల్‌లో నిర్వహించిన ఈ సదస్సును జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ గుత్తా కేశవ నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "లంగ్ టాక్స్" సదస్సుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సదస్సును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు వారి విధి నిర్వహణతోపాటు సేవాభావంతో కూడా పనిచేయాలని, మారుమూల ప్రాంతాల్లోని వారికి వైద్య సేవలు అందించాలన్నారు. సాధారణంగా ఊపిరితిత్తుల సమస్యలు వచ్చాయంటే హైదరాబాద్ లేదా బెంగళూరుకే చికిత్సల కోసం వెళ్తారని, కానీ ఆయా నగరాలకు దీటుగా రాయలసీమలోని అనంతపురంలో కూడా అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని ఈ సదస్సు ద్వారా వైద్యులకు కూడా తెలియజేశారు. ఈ సదస్సులో ప్రధానంగా ఊపిరితిత్తుల్లో వచ్చే పలు రకాల సమస్యలు, వాటికి నిర్ధారణ పరీక్షలు, చికిత్సా విధానాలపై ఇందులో విస్తృతంగా చర్చించారు. ఇంటర్‌స్టిషియల్ లంగ్ డిసీజ్ (ఐఎల్‌డీ), క్షయ (టీబీ), ఊపిరితిత్తుల క్యాన్సర్లు తదితర సమస్యలు ఎందుకు వస్తాయి, వాటి నిర్ధారణకు ఎలాంటి పరీక్షలు ఉన్నాయనే అంశంపై జనరల్ ఫిజిషియన్లు, పల్మనాలజిస్టులు, ఎనస్థీషియాలజిస్టులు, క్రిటికల్ కేర్ విభాగం నిపుణులు, పీజీ విద్యార్థులు తదితరులకు అవగాహన కల్పించారు. ఇలాంటి సంక్లిష్టమైన సమస్యలు ఉన్నప్పుడు ఊపిరితిత్తులు బాగా దెబ్బతింటే వెంటిలేటర్ అమర్చడంలో ఆధునిక విధానాలు, ఎక్మో ఎప్పుడు, ఎలా ఎన్నాళ్లు ఉపయోగించాలనే విషయాలు చర్చించారు. ఇందులో ఫ్లెక్సిబుల్, రిజిడ్ బ్రాంకోస్కొపీ, ఎండోబ్రాంకియల్ అల్ట్రా సౌండ్ (ఈబీయూఎస్)- రేడియల్, లీనియర్, క్రయోథెరపీ, థొరాకోస్కొపీ, వెంటిలేటర్ స్కాలర్ ఇంటర్‌ప్రెటేషన్ తదితర విధానాలను ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, కిమ్స్ సవీరా ఆస్పత్రి ఎండీ ఎస్వీ కిశోర్‌రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ సదస్సు జరిగింది. హైదరాబాద్‌లోకి కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ పల్మనాలజిస్టు డాక్టర్ ఎన్.శుభకర్, కిమ్స్ సవీరా ఆస్పత్రికి చెందిన డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి, డాక్టర్ రవిశంకర్ తదితరులు వివిధ వైద్యవిధానాలు, ఊపిరితిత్తుల సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో పలువురు వైద్యులు, వైద్యవిద్యార్థులు, పీజీ విద్యార్థులు హాజరయ్యారు.

# వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు



**గుమ్మగట్ట - సూర్య వాస్తవం:** నూతన వధూవరులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బండి మూడుముళ్లతో ముడిపడిన మీ వివాహ బంధం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో సాగాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప. ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్ టి సిద్దప్ప, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప సభ్యులతో కలిసి పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొండాపురం దుగ్గప్ప వారి పెళ్లి ఆహ్వానం మేరకు ఆదివారం రాయదుర్గం మండలం 74 ఉడే గోళం మద్దాన్నిశ్వర స్వామి దేవాలయంలో జరిగిన అనిల్ కుమార్, గోపిచందన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వద్ది వారి వివాహ ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణం సీతా రామాంజనేయులు కళ్యాణ మండపం లో జరిగిన కిరణ్ కుమార్, నిఖిత ల వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు తన సుభాసిస్సులు అందించారు. అనంతరం రేకులకుంట వారి పెండ్లి ఆహ్వానం మేరకు పట్టణంలోని నేషనల్ కన్వెన్షన్ కళ్యాణ వేదికలో జరిగిన దీప్తిరత్న, సాయిరాఘవేంద్ర కళ్యాణం లో పాల్గొని నూతన వధూవరులను దీవించారు. ఈ నేపథ్యంలో మేస్త్రి పెన్నయ్య వారి వివాహ ఆహ్వానం మేరకు రాయదుర్గం మండలం మల్లేపల్లి గ్రామంలో జరిగిన కళ్యాణ వేదిక లో పాల్గొని నూతన దంపతులు త్రివేణి, రమేష్ లను ఆశీర్వదించారు. అనంతరం పెద్దమడి వారి పెళ్లి ఆహ్వానం మేరకు బళ్లారి పట్టణం లోని అల్లం భవన్ భవనంలో జరిగిన పెళ్లి వేడుకలకు హాజరై వధూవరులు అమూల్య, జీవన్ కుమార్ రెడ్డి లను దీవించారు. ఈ నేపథ్యంలో శ్రీరామ్ వారి పెళ్లి ఆహ్వానం మేరకు బళ్లారి పట్టణంలోని జగద్గురు కొట్టూరేశ్వర స్వామి కళ్యాణమండపం లో జరిగిన వివాహ శుభకార్యంలో పాల్గొని నూతన దంపతులు లక్ష్మీ శ్రీ, శ్రీకాంత్ లను దీవించారు. ముందుగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి మీ వివాహ బంధం రాబోవు తరాలకు ఆదర్శం కావాలని ఆయన వధూవరులకు తెలిపారు. మీ ఈ నూతన జీవన ప్రయాణంలో ఎలాంటి పొర పొచ్చలు లేకుండా మీ వివాహ బంధం సౌఖ్యంగా ఉండాలని సుఖంగా జీవించాలని ఆయన వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయ వెంకటేశులు, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రుడు వడ్డే వెంకటేశులు ఉన్నారు.

### గ్రంథాలయాలు ప్రతిఒక్కరూ

# సద్వినియోగం చేసుకోవాలి



**అనంతపురం - సూర్య వాస్తవం:** మహిళా, బాలల గ్రంథాలముకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ రచయిత రమేష్ నారాయణ పౌర గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు, పాఠకులు ఏ విధంగా వాటిని వినియోగించుకోవాలి, కవి సమ్మేళనాలు అంటే ఏమిటి వాటి ప్రాముఖ్యత, సెమినార్లు మరియు రచయితలు యొక్క సందేశాలు గురించి పాఠకులకు, బాలబాలికలకు చాలా వివరంగా తెలియపరిచారు.

**కవి సమ్మేళనాలు అంటే..**

ఉగాది కవిసమ్మేళనం ప్రతి సంవత్సరాదికి పలు తెలుగు గ్రామాల్లో, పట్టణాల్లో నిర్వహించే కార్యక్రమం. కళాపోషకులు, సాహిత్యాభిమానులు, సాహిత్యసంస్థలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూండగా వాటిలో కవులు పాల్గొని తమ కవితలను వినిపిస్తూంటారు. ఉగాది కవిసమ్మేళనం ఆకాశవాణిలోనూ, దూరదర్శన్‌లోనూ నిర్వహిస్తూంటారు.

**సెమినార్:** సెమినార్ అనేది ఒక విద్యా సంస్థలో లేదా వాణిజ్య లేదా వృత్తిపరమైన సంస్థ అందించే విద్యా బోధన యొక్క ఒక రూపం. ఇది పునరావృత సమావేశాల కోసం చిన్న సమూహాలను ఒకచోట చేర్చే పనిని కలిగి ఉంది, ప్రతిసారీ ఏదో ఒక నిర్దిష్ట అంశంపై దృష్టి కేంద్రీకరిస్తుంది, దీనిలో హాజరైన ప్రతి ఒక్కరూ పాల్గొనవలసి ఉంటుంది. సెమినార్ లీడర్ లేదా ఇన్‌స్ట్రక్టర్‌తో కొనసాగుతున్న సోక్రటిక్ డైలాగ్ ద్వారా లేదా పరిశోధన యొక్క మరింత అధికారిక ప్రదర్శన ద్వారా ఇది తరచుగా సాధించబడుతుంది. ఇది తప్పనిసరిగా కేటాయించిన రీడింగులను చర్చించే ప్రదేశం, ప్రశ్నలు లేవనెత్తవచ్చు, చర్చలు నిర్వహించవచ్చు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు, పాఠకులు, మహిళా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగతిని జాగృతం చేసేది కవిత్వం



**నార్పల - సూర్య వాస్తవం:** జగతిని జాగృతం చేసి ప్రగతి ఫలాలు అందించేది కవిత్వమని కవి సామాజిక సేవకార్య కర్త పాత్రికేయులు రాష్ట్ర ఉత్తమ గ్రామీణ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత లక్ష్మీ నారాయణ తెలిపారు. మండల కేంద్రమైన నార్పలలోని గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాల వారోత్సవాలు గ్రంథాలయ అధికారిని కే.జీవన అధ్యక్షతన కవి సమ్మేళనం, సెమినార్, రచయితలు సందేశాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా కవి మాట్లాడుతూ గ్రంథాలయం లో పుస్తకాలు, గ్రంథాలకు నిలయం అన్నారు. వీటిని రచించడంలో ఎదరో రచయితలు, కవులు అహెూరాత్రులు మానసికంగా, శారీరకంగా శ్రమించి వ్రాయడంవల్ల నేటి సమాజంలో విజ్ఞాన వినోదం, శాస్త్రీయ, గ్రంథాలు లభ్యమవుతున్నా యన్నారు. మనసంస్కృతి సంప్రదాయాలను కాపడేవి చరిత్రకు ఆనవాలుగా గ్రంథాలు నిలుస్తాయని రామాయణ, మహాభారత, భాగవతం లాంటి ఇతిహాసాలలో సారం మనిషి నైతిక విలువల మెరుగులు నిలుస్తాయని కొనియాడారు. వీరందరినీ మననం చేసుకుని వారు సమాజం వికాసం కోసం చెప్పిన విషయాలు నేటి యువత తమ జీవన విధానం ను ఆదర్శంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు వై.శ్రీరాములు, వెంకట నాయుడు, సిబ్బంది వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దర్గాలో ప్రార్థనలు






**- ప్రభుత్వం తరుపున చాదర్ సమర్పించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వైయస్సార్ జిల్లా – సూర్య వాస్తవం:** దేశంలోనే ప్రసిద్ధ సూఫీ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన అమీన్‌పీర్ పెద్ద దర్గాలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆ భగవంతుని ప్రార్థించానని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిలి అన్నారు. అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి... రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రభుత్వ లాంఛనాలతో తలపై పూల చాదర్ పెట్టుకొని సాంప్రదాయ పద్ధతిలో దర్గాకు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఉరుసు సందర్భంగా పెద్ద దర్గాను విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం తరపున పెద్ద దర్గా ఉరుసులో పాల్గొని చాదర్ సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. 450 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఈ కడప అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలకు మన రాష్ట్రం నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరుఅవుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపట్టిందన్నారు. అలాగే ప్రత్యేక వసతులను కల్పించిందన్నారు. పెద్ద దర్గా ఉరుసు లో మత సామరస్యానికి ప్రతీకగా అన్ని మతాలకు,కులాలకు చెందిన ప్రజలు పాల్గొంటారన్నారు.ఉత్తర భారత దేశంలో అజ్మీర్ ఎలాగో మన కడప నగరంలో పెద్ద దర్గాను దక్షిణ భారతదేశ అజ్మీర్ గా పిలుస్తారన్నారు. ఉరుసు మహోత్సవ సందర్భంగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఉరుసులో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలనికోరారు. ఇతర రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వివిధ మతాలకు చెందిన ప్రజలకు నగరవాసులు ఆతిథ్యం ఇచ్చి తిరిగి వాళ్ళ గమ్యస్థానాలకు చేరేలా ప్రతి ఒక్కరు తమ వంతు సాయంగా చూసుకోవాలన్నారు. పెద్ద దర్గాకు సంబంధించిన అన్ని



ముఖ్యమైన పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.పెద్ద దర్గా ఆవరణలో ఎలాంటి అవాంచనీయ చోటు చేసుకోకుండా,భారీ సంఖ్యలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు తో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్ద దర్గా ఉరుసును జిల్లా ఫెస్టివల్ గా ప్రకటించడం జరిగిందన్నారు. ఉరుసు నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని ఉత్సవాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మొదటగా సాయంత్రం 6 గంటలకు ఆసర్ ఎ ముబారక్ ఇందులో మొహమ్మ ద్ ప్రవక్త (ర ఆ ) వారి వంశీకుల పవిత్ర ఆనవాలను పీఠాధిపతి గారి ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది.అనంతరం ముషాయిరాహాలు నందు ఇదారయే అమీనీయా వార్షిక ఫంక్షన్ జరిగింది అనంతరం రాత్రి 8 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,ఎస్పి విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, కడప నగర కమిషనర్ జాన్ ఇర్విన్, జిల్లా ఉన్నతాధికారులు కళాక్షేత్రం,దిశా పోలీస్ స్టేషన్ నుండి పెద్ద దర్గా వరకు కాలినడకన చాదర్ తీసుకొని వచ్చి హజారత్ సూఫీ సర్ మస్త్ సాని చిల్లా కష్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మద్ హుస్సేనీ చీష్టి ఉల్ ఖాదరి వారి మజార్ పై సమర్పించారు.అనంతరం రాత్రి 10 గంటలకు ప్రముఖ ఖవ్వాల్ అనిస్ రాయిస్ సాబరి గారిచే గొప్ప ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి జనాబ్ ఆరిఫ్ ఉల్లా హుసేని, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్, స్థానిక టిడిపి నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, జిలాన్, మస్సూర్, అబ్దుల్లా, అల్లావుద్దీన్, దర్గా కమిటీ సభ్యులు, నిర్వాహకులు, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, శిష్య కోటి బృందం, తదితరులు పాల్గొని ప్రార్థనలు చేశారు.

# అమ్మవారి ఆలయానికి స్థల దానం

**పలాస – సూర్య వాస్తవం:** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అంటారు. ఆ మాటను నిజం చేశారు శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, గోవిందపురం గ్రామానికి చెందిన కుటుంబాలు తమకు ఉన్న విలువైన స్థలాన్ని గుడి కోసం దానం చేసి పెద్ద మనసు చాటుకున్నారు. అమ్మవారి దైవ కార్యక్రమంలో స్థలం సరిపోక ఇబ్బందులు రావడంతో గుడి చుట్టు వైపులా ఉన్న స్థలాన్ని సంబంధించిన కుటుంబాలతో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గుడికి స్థలం సుమారుగా (పొడవు- 75 ఐ అ") వెడల్పు 50 అ") స్థలం ఇవ్వడానికి కర్ని రమణ, పుచ్చ ఈశ్వరరావు, సైని చినబాబు, సైని శ్రీను, సైని ముఖలింగం, సైని భాస్కర్ రావు, సైని రమేష్, సైని తిరుపతి కుటుంబాలు ముందుకు వచ్చారు. వెంటనే ఈశ్వరరావు మరియు రమణ జెసిబిని తెప్పించి ఆ స్థలంలో ఉన్న కొబ్బరి మొక్కలు, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. త్వరలో గ్రామ పెద్దలతో సమావేశమై గుడి అభివృద్ధికి కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు.



# హైందవ శంఖారావానికి తరలిరండి

**పాతపట్నం – సూర్య వాస్తవం:** దేవాలయాలను రక్షించుకుందామని నినాదంతో విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన హైందవ శంఖారావానికి ప్రతి హిందువు తరలి రావాలని పాతపట్నం నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు పిలుపునిచ్చారు. జనవరి న విజయవాడలో జరగబోయే ఈ శంఖారావానికి సంబంధించి న సన్నాహక సదస్సు ఆదివారం పాతపట్నంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ.... దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించే లాగా వాటి నిర్వహణలో సంస్కరణలు తేవాలని పిలుపునిచ్చారు. హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి ,రక్షణ , సమాజ సంరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ హైందవ శంఖారావానికి మద్దతుగా 9240015333 నంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలని పిలుపునిచ్చారు.



# ముఖ్యమంత్రి సోదరుడికి నివాళులు



**టెక్కలి – సూర్య వాస్తవం:** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అయినటువంటి నారా రామ్మూర్తి నాయుడు. అనారోగ్యంతో స్వర్గస్తుడైన కారణంగా, టెక్కలి మండల టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్ మట్టా పురుషోత్తం, కోళ్ల కామేష్, రెయ్యి ప్రీతిష్ చంద్ర, సోడిముడి శివ కిరణ్, తెలగువలస అప్పన్న, కోనారి శ్రీను, గుంటు రౌతు వైకుంఠ రావు, దొడ్ల గౌతం, పొట్నూరు శంకర్, కరుకోలా లక్ష్మణ్, కార్యకర్తలు నివాళులర్పించారు.

# చలో శ్రీకాకుళం గోడ పత్రిక విడుదల

**- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ పోరాట సమితి**



**టెక్కలి – సూర్య వాస్తవం:** టెక్కలి స్థానిక అంబేద్కర్ భవన్లో చలో శ్రీకాకుళం గోడ పత్రిక ప్రారంభించి, 29. 11. 2024 ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ర్యాలీ మరియు బహిరంగ సభ కు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సి, ఎస్టి రిజర్వేషన్ల వర్గీకరణ పోరాట సమితి టెక్కలి నాయకులు తెలిపారు. దీనిలో భాగంగా నాయకులు బ్రోకర్ నారాయణరావు, చల్ల రామారావు అట్ల రాహుల్ కుమార్ కామేశ్వరరావు, దా లయ్య తారక్ గడ్డయ్య జర్జాన బాబురావు, లోకనాథం సంజీవరావు కసవయ్య చిన్నవాడు చంద్రశేఖర్ సూర్యనారాయణ శ్రీనివాసు పీసా దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీగా హుస్సేన్ పీరా

**కర్నూలు క్రైం – సూర్య వాస్తవం:** కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీగా హుస్సేన్ పీరా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను కాపాడటానికి కృషి చేస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా మెలగాలన్నారు.



# కార్తికమాస వనభోజనం



**డోన్ – సూర్య వాస్తవం:** కార్తీక మాస వనభోజనం మహోత్సవ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం వారి పిలుపుమేరకు డోన్ పట్టణంలో రెడ్డి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో కార్తికమాస వనభోజన మహోత్సవంకు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తనయులు యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి వారి సకుటుంబ సమేతంగా భోజన మహోత్సవానికి లో పాల్గొన్నా దంపతులు, నాయకులు ధర్మవరం మన్నే భరత్ కుమార్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు.

# వివాహా వేడుకకు హాజరైన మన్నే సుబ్బారెడ్డి



**డోన్ – సూర్య వాస్తవం:** ఆదివారం రోజున డోన్ పట్టణంలో అమ్మవారి శాలలో అడ్వకేట్ జొన్నలగడ్డ శ్రీనివాసుల శెట్టి పిలుపుమేరకు వారి కుమార్తె వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అదేవిధంగా ఈ కార్యక్రమంలో వివాహ వేడుకకు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి రాష్ట్ర లీగల్ సెల్ మెంబర్ మధుసుధన్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

## డాక్టర్ గల్లా మాధవీలతకు సన్మానం



**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేయు డాక్టర్ గల్లా మాధవీ లత గ్రంథాలయ సంస్థ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో కవి, రచయిత్రి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ గల్లా మాధవీలత కవితా గానం చేశారు. చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గిరిధరన్, కార్యదర్శి సహదేవనాయుడు, గ్రంథాలయ అధికారి లలిత, విశ్రాంత గ్రంథాలయ ఉద్యోగి గడియా విజయకుమార్ ఇతర సిబ్బంది సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రచయితలు, కవులు, కళాకారులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## టెంపో ట్రావెలర్ ఢీకొని వృద్ధుడి మృతి



**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం:** బంగారుపాలెం మండల పరిధిలోని నలగాంపల్లి పంచాయతీకి చెందిన ఏ అబేలు వయస్సు 77 సంవత్సరములు, తండ్రి (లేట్) లక్ష్మయ్య, ఇతను ఆదివారం మధ్యాహ్నం నంది ఫుడ్ ప్లాజా సమీపంలో ఆవులను మేపుకొని తిరిగి ఇంటికి మధ్యాహ్నం భోజనానికి వెళుతుండగా చిత్తూరు నుంచి పలమనేరు వైపు వెళ్ళు టెంపో ట్రావెలర్ అతి వేగంగా, డ్రైవర్ అజాగ్రత్తతో నడిపి అబేలును ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తుండగా మరణించడం జరిగింది. సీఐ కే శ్రీనివాసులు ఉత్తర్యుల మేరకు ఏఎస్ఐ మల్లప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి శవ పంచనామా నిర్వహించి వారి బంధువులకు అప్పజెప్పడం జరిగిందని ఏఎస్ఐ మల్లప్ప నాయుడు తెలిపారు.

## గల్లంతైన గణేష్ ఆచూకీ లభ్యం

### - సిద్దవటం మండలం లింగంపల్లి పెన్నానదిలో లభ్యం



**సిద్దవటం – సూర్యవాస్తవం:** వైయస్సార్ కడప జిల్లా వల్లూరు మండలం, పుష్పగిరి పుణ్యక్షేత్రం వద్ద, కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా గత మూడు రోజుల క్రిందట శుక్రవారం రోజు హరిహరాదుల క్షేత్రమైన పుష్పగిరి వైద్యనాథేశ్వర లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం దర్శనం నిమిత్తం, కడప నగరము మృత్యుంజయకుంట నుండి దర్శనానికి వెళ్లిన రెడ్డిపల్లి. గణేష్ (27) మరియు అతని కుటుంబ సభ్యులు నదిలో కార్తీక స్నానం చేస్తుండగా, అక్కడ నదిలో చిన్నపిల్లలు గల్లంతవుతున్నారని కేకలు వేయగా వారిని కాపాడేందుకు గణేష్ నదిలోకి దిగి వారిని కాపాడి, ప్రమాదవశాత్తుగా నీటి వరవడిలో మునిగిపోయి గణేష్ నీటిలో మిస్సింగ్ అయినట్టు సమాచారం తెలుసుకున్న కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రోషన్, వల్లూరు పోలీస్ సిబ్బంది, కమలాపురం ఫైర్ సిబ్బంది మరియు గజఈత గాళ్ళ సహాయంతో గల్లంతయిన గణేష్ ఆచూకీ గురించి గాలింపు చర్యలు చేపట్టినారు. గల్లంతయిన గణేష్ యొక్క ఆచూకీ లభ్యం కాలేదు. గణేష్ బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లూరు పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు కేసును పోలీసు వారు నమోదు చేసినారు. ఆదివారం రోజున ఉదయం సిద్ధవటం మండలంలోని లింగంపల్లి గ్రామ శివారు పెన్నానది ఒడ్డున ఒక వ్యక్తి యొక్క డెడ్ బాడీ నీటి పైన తేలాడుతున్నదని స్థానికులు అందించిన సమాచారం మేరకు సిద్ధవటం పోలీసు, వల్లూరు పోలీసులు, మిస్సింగ్ అయిన గణేష్ బంధువులు చేరుకుని సదరు నీటిపై తేలాడుతున్న డెడ్ బాడీని ఒడ్డుకు తీసుకుని వచ్చి పరిశీలించగా ఈ డెడ్ బాడీ గత మూడు రోజుల క్రిందట పుష్పగిరి క్షేత్రం దగ్గర పెన్నానదిలో ప్రమాదవశాత్తుగా మునిగిపోయిన గణేష్ మృతదేహాన్ని బంధువులు గుర్తించారు. శవ పరీక్ష నిమిత్తం గణేష్ యొక్క మృతదేహాన్ని కడప ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు ప్రైవేట్ అంబులెన్స్ నందు తరలించడం అయినది. ఈ కేసును వల్లూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 108లో మగబిడ్డకు జన్మనిచ్చిన రజియాబేగం



**సిద్దవటం – సూర్యవాస్తవం:** మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిదిలో ఉన్న మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన షేక్ రజియాబేగం ఆదివారం తెల్లవారు జామున108 వాహనంలో మగబిడ్డకు జన్మనిచ్చారని సిద్దవటం మండలం 108 వాహనం సిబ్బంది అయిన ఈఎంటి జి. వరలక్ష్మి, పైలెట్ కె.వి. సురేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని మహబూబ్ నగర్ కు చెందిన రజియాబేగంకు పురిటి నొప్పులు రావడంతో ఆసుపత్రికి ఆసుపత్రికి వెళ్లేందుకు 108 వాహనంకు స్థానికంగా ఉన్న ఆశా వర్కర్ హిమాంబి సమాచారం ఇవ్వడంతో అక్కడి వెళ్లి రజియా బేగంను 108 వాహనంలోకి ఎక్కించుకుని సిద్ధవటం ప్రభుత్వం ఆసుపత్రికి వస్తుండగా మార్గ మద్యంలోని పెన్నానది బ్రిడ్జికీ సమీపంలోకి రాగానే నొప్పులు ఎక్కువగా రావడంతో 108 వాహన సిబ్బంది ఈఎంటి వరలక్ష్మి ఆశా వర్కర్ హిమాంబి అంబులెన్స్ లోనే డెలివరి చేశారు. ఆమె పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. రజియాబేగంకు ఇది 6వ కాను అన్నారు. నలుగురు ఆడబిడ్డలు వుండటంతో మగ బిడ్డకోసం ఆమె 5వ కాన్పులో మగబిడ్డ పుట్టి మృతి చెందారని. 6వ కాన్పులో మగబిడ్డకు జన్మనించారు. తల్లి, బిడ్డలు సిద్దవటం ఆసుపత్రిలో ఆరోగ్యవంతంగా ఉన్నారని వారు తెలిపారు.

## టీడీపీలో ప్రతి కార్యకర్తకు న్యాయం



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** టిడిపిలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక నెహ్రూరోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి పార్టీ ప్రజాస్వామ్య పార్టీ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి కట్టుబడి వుందని, ఈ నేపథ్యంలో టిడిపి నామినేటెడ్ పదవులలో టిడిపి నుండి 50 శాతం వారికే కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇ.వి.సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం



**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం:** బంగారుపాళ్యం మండల కార్యాలయం నందు ఆదివారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అమరావతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యమంత్రి సోదరులు నారా రామ్మూర్తి నాయుడు ఆకస్మిక మరణంతో రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. తదుపరి మండలంలోని కొన్ని గ్రామాలలో రెవిన్యూ సమస్యలు ఉన్నందున వాటిని త్వరితగతిన పరిష్కరించాలని తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్‌కు ఎంపీపీ అమరావతి వివరించారు. ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ, నూతన ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్న తరుణంలో మండలంలోని కొన్ని పంచాయితీలలో అభివృద్ధి పట్ల సిమెంటు రోడ్లు కొన్ని నూతన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మండల ఏపీఎం రవి మాట్లాడుతూ, డ్వాక్రా సంఘాలలో ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి తక్కువ వడ్డీతో రుణాలు పొందాలని, ఎట్టి పరిస్థితులలో ప్రైవేటు బ్యాంకర్లతో లాలూచీ పడకూడదని, తదుపరి మోసపోయి ఇబ్బందులు తెచ్చుకోవద్దని డ్వాక్రా సంఘాల వారికి తెలియ చేయాలని సూచించారు. రాగి మాను పెంట సర్పంచి శ్రీహరి మాట్లాడుతూ, బంగారుపాళ్యం నుండి రాగిమాను పెంట వరకూ ఎనిమిది కిలోమీటర్ల మేర తారు రోడ్డు శిథిలావస్థకు చేరుకుందని, గతంలో ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న ఎవరు పట్టించుకోలేదని, ప్రస్తుతం ఈ దారిలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు ఆయన విన్నవించారు. ప్రస్తుత ప్రభుత్వమైన పట్టించుకోని తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని సమావేశంలో తెలిపారు. అదేవిధంగా రాగి మాను పెంట నందు ఎలక్ట్రిసిటీ వైర్లు ఇండ్లపై ఉండడంతో అక్కడి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నట్లు, గతంలో విద్యుత్ శాఖ వారికి చెప్పిన ఏమాత్రం పట్టించుకోలేదని ఇకనైనా వాటిపై చర్యలు తీసుకోవాలని శ్రీహరి తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వం తరఫున అన్ని శాఖల వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్, జడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్, రెడ్డి, మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం





**శాంతిపురం – సూర్య వాస్తవం:** శాంతిపురం మండల పరిధిలోని కరేగానూరు సమీపంలో ఉన్న గ్రేస్ మేరియా చారిటబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సుమారు వివిధ ప్రాంతాల పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థులు హాజరైయ్యారు. అంతకుమునుపు బాలల దినోత్సవం సందర్భంగా ఈ వేడుకకు హాజరైన పిల్లలకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పేద పిల్లలకు ఉచిత విద్యని, వైద్యాన్ని అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని గ్రేస్ మేరియా చారిటబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టీ ఆరోగ్య రాజ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కుప్పం లయన్స్ క్లబ్ సలహాదారు ఏ. మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. శాంతిపురం మండల పరిధిలో ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఆయన సభాముఖంగా కోరారు. గౌరవ అతిథిగా హాజరైన కుప్పం మాస్ట్ ఫోర్ట్ పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యమనేది గొప్ప వరమని చిన్న వయసులో నుంచి ఎంత గొప్ప పనులు సాధించాలన్న కృషి చేసే అవకాశం దక్కుతుందన్నారు. పెద్దయ్యాక ఆ వయసు రాదని కనుక ఇప్పటినుంచే తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని ఆశీర్వదించారు. ఇలాంటి ఉత్తమమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేస్ మేరియా చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం ఈ వేడుకలలో విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ద ప్యారిస్ ప్రైస్ట్ చర్చ్ ఫాదర్ సుసైరాజ్, రాళ్ళబూదుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్,సిద్ధారెడ్డి, గ్రేస్ మేరియా చారిటబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సభ్యులు జెసి మేరి, ఎన్జీవో సంఘ సభ్యులు గోవిందరాజ్, మల్లప్ప, పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలి




**చిత్తూరు – సూర్య వాస్తవం:** వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్స్ అసోసియేషన్ ( ఏపీ పిజిటిఏ ) చిత్తూరు జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయం స్థానిక తపోవనం ఎయిడెడ్ పాఠశాలలో విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పుల అమలుపై జిల్లాలోని జిల్లా ఎంఈఓల సంఘం, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం, జిల్లా ఏపీ పిజిటిఏ ఆధ్వర్యంలో చిత్తూరులోని తపోవనం ఎయిడెడ్ పాఠశాలలో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ నాయుడు, జిల్లా ఎంఈఓల సంఘం నాయకులు గణపతి, మోహన్, త్యాగరాజులు రెడ్డి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న హై స్కూల్ ప్లస్ ను వ్యవస్థను ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యవస్థగా మార్పు చేయాలని, అదే క్రమంలో సంబంధిత వ్యవస్థలో కో – ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టాలని, అన్ని గ్రూపుల సిలబస్ ను విద్యార్థులకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ముఖ్యంగా హై స్కూల్ ప్లస్ విద్యార్థులకు ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు అమలు చేస్తున్న అన్ని పథకాలను వర్తింపజేయాలని కోరారు. ఇందుకు సంబంధించి ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారాలోకేష్ కు వినతి పత్రం అందచేశామని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన గురించి, నూతన విద్యా విధానం అమలు గురించి, మరో మారు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ను కలిసి, తమ సమస్యల పరిష్కారం గురించి తెలియచేస్తాన్నారు. అప్పటివరకు జిల్లాలోని పలు హై స్కూల్ ప్లస్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పిజి టీచర్లు ఆయా కోర్సుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. కాగా ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, పిజి టీచర్స్ అసోసియేషన్ నాయకులు దామోదరం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సమూహం కార్తీక వన సమారాధన



**ఐరాల – సూర్య వాస్తవం:** పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాక శ్రీ వినాయక స్వామి పుణ్యక్షేత్రము నందు స్వామివారి సేవలో తరుస్తున్నటువంటి బ్రాహ్మణ కుటుంబాలన్నీ కూడాను ఆదివారం స్వామివారి అనుగ్రహంతో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అలాగే ముందుగా విశేష పూజలు నిర్వహించుకుని ధాత్రి పూజ అనగా కామలక వృక్షం ఉసిరి వృక్షానికి తులసి కోటకు పూజ నిర్వహించుకుని అనంతరం నైవేద్యాలు కార్యక్రమాలను నిర్వహించుకుని అందరూ పారాయణాధి కార్యక్రమాలని నిర్వర్తించుకొని భోజనం అంతా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుల వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం జరగడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రతి సంవత్సరం కూడా చేసుకోవటం ఎంతో ఉత్తమమైనటువంటి పని వృక్షాన్ని పూజించడం ఎంతో మహిమాన్విత మైనదిగా కార్తీకమాసంలో చెప్పబడుతున్నది. కావున వృక్షాన్ని పూజించు కుంటూ తమ కోరికలను తీర్చుకుంటూ ఉంటారు. అలాగే వనభోజనాలకు చాలా విధమై నటువంటిది, అలాగే ఈ వనభోజనాన్ని నిర్వహించు కోవడం ద్వారా పరమశివుని అనుగ్రహం కూడా లభిస్తుంది. ఆలయ ఉద్యోగులు అందరూ కూడా పాల్గొని స్వామివారిని సేవించుకుని భోజనానికి కూడా నిర్వహించుకున్నారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

### - జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాస్ వినతి



**చిత్తూరు – సూర్య వాస్తవం:** జిల్లాలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం కష్టించి పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం స్థానిక మిట్టూరులోని జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ చిత్తూరు సెంట్రల్ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. చిత్తూరు సెంట్రల్ మండల బిజెపి అధ్యక్షులు జి షణ్ముగం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పలు అంశాలపై చర్చించి, రానున్న కాలంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. కాగా ఈ సమావేశంలో బిజెపి సెంట్రల్ మండల రిటర్నింగ్ అధికారి ( ఆర్వో ) రంభ దొరబాబుగౌడ్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశాల్ జైన్, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రెడ్డిమస్తాన్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఢిల్లీరాణి, సెంట్రల్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, భవన నిర్మాణ సెల్ జిల్లా కన్వీనర్ షణ్ముగం, పార్టీ నాయకులు కరుణాకర్ సిద్దు, ఓంకార్, పాండియన్, ఈషాగణేష్, ఏలుమలై, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.